మార్మోగిన శివనామస్మరణ

- భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు
- ఆలయాల్లో ఎమ్మెల్యేలు పూజలు

అచ్చంపేట/అచ్చంపేట రూరల్, మార్చి 8: శ్రీశైలం ఉత్తరద్వారం ఉమామ హేశ్వరక్షేత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఏ ఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసులు, అర్చకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో...

కొల్లాపూర్, మార్చి 8: మండలంలోని సోమశిల శుక్రవారం శివనామస్మరణతో మార్మోగింది. ఉమ్మడిపాలమూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కొల్లాపూర్ నుంచి ప్రత్యేక బస్సుల్లో సోమశిలకు చేరుకున్న భక్తులు సమీపంలోని కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేశారు. అనంతరం లలితాసోమేశ్వరస్వామి ఆలయ సముదాయంలోని శివాలయాల్లో అభిషేకాలు, లలితాదేవికి కుంకుమార్చనలు చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానంనిర్వ హించారు.

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

తిమ్మాజిపేట, మార్చి 8 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మండల కేంద్రంలోని శివరామాంజనేయ ఆలయం, అప్పాజిపల్లి, మారేపల్లి, నేరళ్లపల్లి, ఇప్పలపల్లి ఆలయాల్లో వేదమంత్రోచ్చరణల మధ్య శివ పార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. మారేపల్లి, అమ్మపల్లి గ్రామాల్లో నిర్వహించిన కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

కల్వకుర్తిలో...

కల్వకుర్తి రూరల్ / కల్వకుర్తి మార్చి 8 : కల్వకుర్తి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం శివరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. అనంతరం ఉపవాసదీక్షలను ముగించారు. మార్చాలలో నృసింహా, వేంకటేశ్వర శివాలయం (త్రికూటాలయంలో) ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల వెంకటేశ్ పూజలు చేశారు.

గుండాలలో ఎమ్మెల్యే కశిరెడ్డి పూజలు

వెల్దండ, మార్చి 8 : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మహాశివరాత్రిని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయాగ్రామాల్లో ప్రజలు ఆలయాల్లో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల ఆలయంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, ఉప్పల వెంకటేశ్ ఇతర ముఖ్యనాయకులు పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ భక్తుల దాహార్తి తీర్చేందుకు రూ.10వేలతో వాటర్‌బాటిళ్లు, పండ్లను పంపిణీ చేశారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 8 : మహాశివరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. మండలంలోని వంగూరు, డిండిచింతపల్లి, గాజర, పొల్కంపల్లి, ఉల్పర, ఉప్పల్‌పహాడ్, కోనేటిపూర్, రంగాపూర్ శివాలయాల్లో పూజలు నిర్వహించారు.

కోడేరులో...

కోడేరు, మార్చి 8: మండల కేంద్రంలో వెలసిన కోడేరులో వెలసిన ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 12గంటలకు మహారుద్రాభిషేకం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, మార్చి 8: మండలంలోని పెద్దకారుపాముల, సాతాపూర్, కల్వకోలు, దేవుని తిర్మలాపూర్, పెద్దకొత్తపల్లి, చంద్రకల్, తదితర గ్రామాల్లోని ఆలయాల్లో తెల్లవారు జామునుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, మార్చి 8 : మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, మాదవస్వామి, జటప్రోల్, గోప్లాపురం గ్రామాల్లోని శివాలయాలు శుక్రవారం ఓంకార నాదంతో మారుమోగాయి. ఆయా ఆలయాల్లో భక్తులు ఉపవాస దీక్షలతో పూజలు, అభిషేకాలు చేశారు. మాధవస్వామి గ్రామ సమీపంలోని రామతీర్థం ఆలయం వద్ద యువకులు అన్నదానం చేశారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్, మార్చి 8 : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆలయాల్లో శివనామస్మరణ మార్మోగింది. మార్కెట్ శివాలయం, రాంనగర్ ఆలయం, సుబ్రహ్మణేశ్వరాలయాల్లో భక్తులు పూజలు, అభిషేకాలు చేశారు. సుబ్రహ్మణేశ్వరాలయంలో శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో శివ భక్తులు హకీం ప్రసన్న, మురళిదంపతులు పుట్టమన్నుతో చేసిన 365 శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, మార్చి 8 : మండలంలోని ఆలయాల్లో భక్తులు శివలింగాలకు అర్చనలు,అభిషేకాలు, పూజలు చేశారు. మమ్మాయపల్లి మార్కండేయ ఆలయం వద్ద ఎడ్ల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. మమ్మాయపల్లి శివారులో గల మల్లికార్జునస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హరిచరణ్‌రెడ్డి, వెంకటస్వామి, మాన్యనాయక్, మల్లేశ్, నజీర్ పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో...

అమ్రాబాద్, మార్చి 8 : శైవక్షేత్రాలు శుక్రవారం శివనామస్మరణతో మార్మోగాయి. అమరేశ్వరాలయం, అంతర్గంగా, లొద్ది, మల్లెల తీర్థం, మద్దిమడుగు, మన్ననూర్ శివాలయాల్లో పూజలు చేశారు.

లింగాలలో..

లింగాల, మార్చి 8: శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు చేశారు. చెన్నంపల్లి రోడ్డులో ఉన్న శివాలయంలో సీఐ శ్రీనివాసులు దంపతులు పార్వతీపరమేశ్వరుల కల్యాణం నిర్వహించారు.

బల్మూరులో..

బల్మూరు, మార్చి 8 : మండలంలోని ఆయా గ్రామల శివాలయల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మార్చి 8: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కేదారేశ్వరాలయం,తిప్పాపూర్ భక్తులు బారులుదీరి పూజలు చేశారు. తిప్పాపూర్ శివపార్వతుల కల్యాణం నిర్వహించారు.

నాగర్‌కర్నూల్‌లోనిఆ లయంలో భక్తుల పూజలు

బిజినేపల్లి : మమ్మాయిపల్లిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

ఉమామహేశ్వరంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ,వం శీచంద్‌రెడ్డిద ంపతులు

వెల్దండ : గుండాలలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కొల్లాపూర్ : సోమశిలలో సోమేశ్వరస్వామినిపూ జిస్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

తిమ్మాజిపేటలోశి వపార్వతులకల్యా ణంలో పాల్గొన్న భక్తులు

కల్వకుర్తిలో పూజలు చేస్తున్నబీఆ ర్ఎస్‌రా ష్ట్ర నాయకుడువెం కటేశ్

పెద్దకొత్తపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పెంట్లవెల్లిలో మంచాలకట్టరామ తీర్థంఆ లయంలో పూజలు చేస్తున్న భక్తులు

నాగర్‌కర్నూల్‌లో మట్టి శివలింగాలకు పూజలు

కొనసాగిన మరబోట్ల రాక పోకలు

కృష్ణానదిలో తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు చెందిన మరబోట్ల నిర్వాహకుల మధ్య నెలకొన్న వివాదంతో ఇరుప్రాంతాలకు రాకపోకలు పూర్తిగా నిషేధించారు. దీంతో తెలంగాణ ప్రాంతంవారు అటు సంగమేశ్వరాలయం, రాయలసీమకు చెందిన వారు సోమశిలకు రాలేక పోయారు. కాగా మహాశివరాత్రిని పురస్కరించుకొని రాయలసీమకు చెందిన నాయకుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి జోక్యం చేసుకొని ఇటు సోమశిల, అటు సిద్ధేశ్వరం గ్రామాలకు మరబోట్లు నడిపే వారిమధ్య తాత్కాలికంగా రాజీకుదుర్చినట్లు సోమశిలకు చెందిన మరబోట్ల నిర్వాహకులు తెలిపారు. దీంతో అటువైపు సంగమేశ్వర ఆలయానికి తెలంగాణకు చెందిన భక్తులు దర్శనం కోసం తరలివెళ్లారు. సంగమేశ్వరాలయానికి వెళ్లే భక్తుల నుంచి నిర్వాహకులు ఒక్కొక్కరికి రూ.200చార్జీ (రానుపోను) వసూలు చేశారు.

ఇస్రో యువ విజ్ఞానానికి దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, మార్చి 8 : పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు భారత అంతరిక్షసంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న యువ విజ్ఞాన కార్యక్రమానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు డీఈవో గోవిందరాజులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టు, 60 శాతం మార్కులు సాధించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు పొందిన వారు www.isro. gov.in వెబ్‌సైట్‌లో ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 9989921105 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

ఉప్పునుంతల, మార్చి 8: ఆపదలో ఉన్న తోటి స్నేహితుడికి మిత్ర బృందం ఆర్థిక సాయం అందజేశారు. కొత్తరాంనగర్‌కు చెందిన జానయ్య రెండు రోజుల క్రితం మహాదేవ్‌పూర్ స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వెల్దండ సమీపంలోని ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన స్నేహితులు శుక్రవారం దవాఖానకు వెళ్లి జానయ్యను పరామర్శించి చికిత్స కోసం అతని భార్యకు రూ.22 వేలను అందజేశారు. కార్యక్రమంలో ఎల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహన

లింగాల, మార్చి 8: మండలంలోని భౌరాపూర్ చెంచు పెంటలో కొనసాగుతున్న జాతరలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చెంచులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సురేంద్రరెడ్డి, పాల్గొన్నారు.

తాగునీటికి అంతరాయం

కొల్లాపూర్, మార్చి 8: పట్టణంలో రెండు రోజుల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని సింగవట్నం జీఎల్ఆర్ఎస్ ట్యాంక్ నుంచి కొల్లాపూర్ పట్టణానికి తాగునీటి సరఫరా చేసే మిషన్‌భగీథ పైప్‌లైన్ మరమ్మతు చేస్తున్నందున తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుందని పట్టణ ప్రజలు ప్రజలు గమనించాలని పేర్కొన్నారు.

'సూక్ష్మ' శివలింగం..

శేఖరాచారి తయారు చేసిన సూక్ష్మశి వలింగం

కల్వకుర్తి రూరల్, మార్చి 8 : కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన చింతోజు శేఖరాచారి యాభై మిల్లీ గ్రాముల బంగారంతో సూక్ష్మ శివలింగాలను తయారుచేశాడు. శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకుని రెండు శివలింగాలు, త్రిశూలం ను తీర్చిదిద్దాడు. శేఖరాచారి గతంలో కూడా పలు సూక్ష్మ విగ్రహాలను తయారు చేసి ప్రశంసలు అందుకున్నాడు.

యువతిపై హత్యాయత్నం.. కేసు నమోదు

నాగర్‌కర్నూల్, మార్చి 8 : జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో శుక్రవారం యువతిపై హత్యాయత్నానికి పాల్పడిన యువకుడిపై పోలీసులు కేసునమోదు చేశారు. ఎస్సై గోవర్ధన్ కథనం మేరకు.. జిల్లా కేంద్రంలో మెకానిక్‌గా పనిచేస్తున్న బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్‌కు చెందిన అహ్మద్ కంప్యూటర్ శిక్షణకోసం వచ్చే అమ్మాయిలపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. కొందరిని లోబరుచుకున్నాడు. అందులో ఓ యువతి శుక్ర వారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో మరో యువకుడితో ఉండటాన్ని చూసిన అహ్మద్ ఆగ్రహంతో తనవెంట తెచ్చుకున్న కత్తితో యువతిపై దాడి చేశాడు. స్థానికులు నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

నాగర్‌కర్నూల్‌లోసావితతత్రమ్మనుస న్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

సమాజంలో మహిళలేకీ లకం

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నాగర్‌కర్నూల్, మార్చి 8 : భారత జీవన విధానంలో మహిళలదే కీలకపాత్ర అని విశ్రాంత ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదర్శమైన కుటుంబ వ్యవస్థకు స్త్రీ వెన్నెముక అని అన్నారు. అనంతరం సీనియర్ పెన్షనర్ సావిత్రమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చెన్నయ్య, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, మార్చి 8 : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాసిల్దార్ ప్రమీల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్, డీటీ విద్యాధరిరెడ్డి కలిసి మహిళా సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సిబ్బంది మంజుల పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, మార్చి 8: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు కవిత, వసుంధర, మౌనిక, అనిత, పద్మను ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజుయాదవ్ ఘనంగా సన్మానించి విద్యార్థినులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, అధ్యాపకులు కురుమయ్య, రమేశ్‌కుమార్, శివుడు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు .అలాగే శ్రీవాణి విద్యా నిలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రంగినేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో మహిళలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, మార్చి 8 : మండలం కేంద్రంలోని పంచాయతీ ఆవరణంలో శుక్రవారం ఐద్వా కార్యదర్శి అరుణ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా అధ్యక్షురాలు లావణ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, సంఘం నాయకులు వెంకటమ్మ, చిట్టెమ్మ పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

కల్వకుర్తి,మార్చి 8 : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో రమేశ్, శ్రీధర్, శ్రీనివాస్, కిషన్, కృష్ణయ్య పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో పాల్గొన్న మహిళా నాయకులు

సన్మానం పొందిన అధ్యాపకులతోప్రిన్సిపాల్, అధ్యాపకులు

మల్లెలమ్మ తల్లికి పూజలు

అచ్చంపేటరూరల్, మార్చి 8: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని మహేంద్రనగర్ కాలనీలో వెలసిన మల్లలమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్య క్రమంలో ఆలయ అధ్యక్షుడు ప్యారసాని రమాకాంత్, ప్రధాన కార్యదర్శి పోతుల శేఖర్, ప్రచార కార్యదర్శి తిరుపతయ్య, నాయకులు గౌతం, మంజూల, సైదమ్మ, సునీత, అరుణ, అనిత పాల్గొన్నారు.

ఎన్‌టీఎఫ్ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడిగా నల్లమలవాసీ

అచ్చంపేట టౌన్/ రూరల్, మార్చి 8: మండలంలోని కొర్రతండాకు చెందిన కొర్ర వంశీనాయక్‌ను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్(ఎన్‌టీఎఫ్) రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు వల్లబాయ్ ఉషాకిరణ్ వంశీనాయక్‌కు నియామక పత్రం అందజేశారు.

చిన్నారుల కిడ్నాప్‌కు యత్నం..?

నాగర్‌కర్నూల్, మార్చి 8 : జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో కొందరు గుర్తు తెలియని దుండగులు ఇద్దరు చిన్నారులను కిడ్నాప్ చేసేందుకు యత్నించగా గ్రామస్తులు గుర్తించడంతో అక్కడే వదిలివేసి వెళ్లిపోయారు. గ్రామస్తుల కథనం మేరకు.. ఉయ్యాలవాడకు చెందిన ఇద్దరు బాలురు సాయంత్రం వేళ ఆడుకుంటుండగా బుర్ఖా ధరించిన ఇద్దరు వ్యక్తులు ఆటోలో వారివద్దకు వచ్చారు. కిరాయి ఇండ్లు చూపించాలని మాట్లాడుతూ బలవంతంగా ఆటోలో ఎక్కించుకున్నారు. ఎక్కబోమని చెప్తే.. చంపేస్తామంటూ బెదిరించడంతో ఆ బాలురు ఆటోలోకి ఎక్కారు. ఈ క్రమంలో ఓ బాలుడి తండ్రి తన కొడుకును గుర్తించి ఎక్కడికి వెళ్తున్నావని, ఆటోదిగాలని చెప్పడాన్ని చూసిన దుండగులు ఆ ఇద్దరి బాలురను అక్కడే దించేసి ఆటోతో సహా పరారయ్యారు. విషయం తెలిసి గ్రామస్తులంతా అక్కడికి చేరుకొని వారిని పట్టుకొనే ప్రయత్నం చేసినా దుండగులు మహబూబ్‌నగర్‌వైపు పారిపోయారు. ఈ సంఘటనతో ఉయ్యాలవాడలో భయాందోళనలు నెలకొన్నాయి. గతకొన్ని రోజులుగా పిల్లల కిడ్నాప్ యత్న సంఘటనలు జరుగుతున్నాయని, కొందరు కిడ్నాప్‌కు యత్నిస్తూ ప్రజలు గుర్తించడంతో పారిపోతున్నారనే ప్రచారం జరుగుతున్నది. విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకొస్తున్నా అదేంలేదంటూ కొట్టిపారేస్తున్నారు. ఈ ఘటనలో బయటపడిన ఓ బాలుడు పలు విషయాలను గ్రామస్తులు, కుటుంబీకులకు వివరించాడు. పోలీసు స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయనున్నారు. అయితే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

కిడ్నాపర్ల నుంచి తప్పించుకున్న బాలుడు

విద్యుదాఘాతంతో స్వీట్ దుకాణం దగ్ధం

- రూ.4లక్షల ఆస్తి నష్టం

కొల్లాపూర్, మార్చి 8: పట్టణ శివారులో కొనసాగుతున్న ఈదమ్మ జాతరలో విద్యుదాఘాతంతో స్వీట్ దుకాణం దగ్ధమయ్యింది. స్థానికుల కథనం మేరకు కొల్లాపూర్‌కు చెందిన గడ్డంకుమార్, రామచంద్రయ్య జాతరలో స్వీట్ దుకాణం ఏర్పాటు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. వెంటనే సమాచారం అందుకున్న స్థానిక అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేలోగా దుకాణం కాలిపోయింది. ఈ ప్రమాదంలో రూ.40వేలు నగదుతో పాటు రూ.3.6లక్షల విలువ చేసే తినుబండారాలు, ఇతర సామాగ్రి దగ్ధమైందని బాధితులు తెలిపారు. స్వీట్ దుకాణం దగ్ధం కావడంతో జీవనాధారం కోల్పోయామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఈదమ్మజా తరలో షార్ట్ సర్క్యూట్‌తో కాలిన స్వీట్ దుకాణం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794